క్లుప్తంగా

మండల సర్వసభ్య సమావేశం రేపు

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయలో ఈనెల19వ తేదీన ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపా రు. ఇప్పటికే ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు సమాచారం అందించామని, మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కొత్తవలస: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. ఈనెల 14న కృష్ణా జిల్లా అవనిగడ్డలో న్యాయవాది జి.శ్రీనివాసరావుపై కక్షిదారులు కొందరు మారణాయుధాలతో దాడిచేసి గాయపరిచిన ఘటనకు నిరసనగా విధులను బహిష్కరించామని స్థానిక బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.వి.గిరిబాబు తెలిపారు. దాడికి పాల్ప డిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. న్యాయవాదులు జి.మహేంద్ర, గండి శ్రీరామ్మూర్తి, ఈ.సత్యనారాయణ, కొట్యాడ అచ్చి బాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ.10.70 లక్షలతో ఇంటింట కుళాయిలు



ఇంటింట కుళాయిలను ప్రారంభిస్తున్న సర్పంచ్ రామునాయుడు, ఏఈ దేవి

వేపాడ: చినగుడిపాల పంచాయతీ బోజంకివానిపాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.10.70 లక్షలతో ఇంటింట తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ దేవి తెలిపారు. ఇంటింట కుళాయిలను సర్పంచ్ రాము నాయుడు, స్థానిక పెద్దలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గ్రామంలో 62 కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించామని చెప్పారు. జలజీవన్ మిషన్ రెండో విడతలో గ్రామానికి 10 వేల లీటర్ల వాటర్ ట్యాంకు మంజూరైందని తెలిపారు.

రామన్నపేటలో 'ఫ్యామిలీ డాక్టర్'



శిబిరంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ సుష్మ

గజపతినగరం రూరల్: మండలంలోని రామన్నపేట గ్రామంలో వైద్యాధికారి సుష్మ ఆధ్వర్యంలో సోమవారం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఓపీ(అవుట్ పేషెంట్) సేవలందించారు. 89 మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం గృహసందర్శన చేసి ప్రజలకు వైద్యతనిఖీలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వైద్య సిబ్బంది వివరించారు.

పాఠశాలకు ఫ్యాన్‌ల వితరణ



హెచ్‌ఎంకు ఫ్యాన్‌లు అందజేస్తున్న దాత గంగరాజు

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలకు ముగ్గురు దాతలు 21 సీలింగ్ ఫ్యాన్‌లు వితరణ చేశారు. విశాఖపట్నం జిల్లా చిన్నము షిడివాడకు చెందిన జి.గంగరాజు 10 ఫ్యాన్‌లు, అదే పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా పని చేస్తున్న డి.ఎ.ఈ.ఉమామహేశ్వరరావు 5, గతంలో ఉపాధ్యాయులుగా పని చేసిన వెంపడాపు ఈశ్వరరావు 4, ఇమంది సత్యనారాయణ 2 ఫ్యానులు సోమవారం అందజేశారు. హెచ్‌ఎం బి.పద్మావతి, ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఉపాధ్యాయులు గొంప అవతారం, గుమ్మడి శ్రీనివాసరావు, గాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

విజయనగరం ఫూల్‌బాగ్: తెర్లాం మండలం కాలంరాజుపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎగిరెడ్డి కృష్ణను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని యూటీఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వరరావు, రమేష్ చంద్రపట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వాహనంతో ఢీకొట్టి మారణాయుధాలతో చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. కృష్ణ కుటుంబానికి యూటీఎఫ్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ఇది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట: చామలాపల్లిలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: పేదల సంక్షేమం, వారి ఆర్థికప్రగతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చామలాపల్లి గ్రామంలో సోమవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. ఏమైనా సమస్య లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు గ్రామాల్లోనే ప్రభుత్వసేవలు అందేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. ప్రతీ యాభై కుటుంబాలకు ఒక గ్రామ వలంటీర్‌ను నియమించి పథకాలను ఇంటివద్దకే అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ నెల ఒకటో తేదీ ఉదయాన్నే తలుపుతట్టి అవ్వాతాతలకు వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. గ్రామ సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్‌అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ డి.పార్వతి, నాయకులు సీహెచ్. ఏ.నర సింహశర్మ, బీల వెంకటరావు, కె.జయశంకర్, చింతల నారాయణమూర్తి, ఆవాల కృష్ణ, మోపాడ కోటి, మామిడి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



వేపాడ: బానాదిలో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో లబ్ధిదారుడికి కొత్త రేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బల్లంకి, బానాది గ్రామాల్లో సోమ వారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాలకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ప్రజలకు 11 రకాల ధ్రువపత్రాలు, పలువురికి రేషన్‌కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.నియోజకవర్గంలో రూ.216 కోట్ల జలజీవన్ మిషన్ నిధులతో 92 గ్రామాలకు రానున్న ఆరునెలల్లో ఇంటింట తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, సర్పంచ్‌లు కర్రి యశోద, బల్లంకి లక్ష్మి, ఎంపీటీసీ గొంప తులసి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ పట్నాయక్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సత్కారం



విద్యార్థులను సత్కరిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష, తదితరులు

చీపురుపల్లి: మండలం నుంచి ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన 11మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నర్సమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, అధికారులు సోమవారం సత్కరించారు.

ఈసందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులు ఉచితంగా చదువుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజ శేఖరరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ట్రిపుల్ ఐటీ కళాశాలలను నెలకొల్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా విద్యారంగం అభివృద్ధికి అధికప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. కష్టపడి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని అన్నారు. ఇటీవల పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' పేరిట సత్కరించి, నగదు పురస్కారాలు అందజేశామని చెప్పారు. ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, ఎంఈఓ ఎం.బూసినాయుడు, ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల రమణ, మెట్టపల్లి ఎంపీటీసీ మీసాల ఈశ్వరరావు, నాయకుడు ఎల్.ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

రూ.39 లక్షలతో రోడ్డు పునరుద్ధరణ పనులు



ప్రారంభమైన తారురోడ్డు పునరుద్ధరణ పనులు

దత్తిరాజేరు: కోమటిపల్లి-గర్భాం రోడ్డు నుంచి వింధ్యవాసి గ్రామానికి రూ.39 లక్షల ఏఎంసీ నిధులతో రోడ్డు పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని డీఈ అప్పలనాయుడు సోమవారం తెలిపారు. వింధ్యవాసి కూడలి నుంచి గ్రామానికి 1.5 కిలోమీటర్ల మేర పూర్తిగా శిథిలమైన తారురోడ్డును పునరుద్ధరిస్తున్నామని, పనులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య దృష్టికి రోడ్డు సమస్యను గ్రామస్తులు తీసుకువచ్చారు. వెంటనే రోడ్డు పనులకు నిధులను మంజూరు చేయించారని సర్పంచ్ రంభ చంద్రశేఖర్ తెలిపారు.

ఫిజియోథెరపీ సేవలు



విభిన్న ప్రతిభావంత చిన్నారికి ఫిజియోథెరపీ చేస్తున్న ఫిజియోథెరపిస్టు

శృంగవరపుకోట: అంగవైకల్యంతో పుట్టిన పిల్లలను సాధారణ స్థితికి తీసుకొచ్చి, వారికి కొత్త జీవితాన్ని అందివ్వాలన్న లక్ష్యంతో నడుస్తున్నవే భవిత కేంద్రాలని ఎంఈఓ బి.నర్సింగరావు చెప్పారు. స్థానిక చింతబడిలోని భవిత కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సోమవారం భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంత పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని, ఈ సేవలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఐఈడీఎస్ఎస్ టీచర్ ఆర్.శ్రీనివాసరావు, ఐఈఆర్‌టీ బి.లీలాకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సుధాగజపతిరాజు

జామి: విజయనగరం పూసపాటి రాజవంశీయుడు ఆనందగజపతిరాజు జయంతి సందర్భంగా అట్టాడ బి.ఎస్.ఆర్ ఆశ్రమంలో వృద్ధులకు ఆయన సతీమణి సుధాగజపతిరాజు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనందగజపతిరాజు విద్యాప్రదాత అని అన్నారు. మాన్సాస్ ట్రస్టు చైర్మన్‌గా ఎన్నో ప్రజాసంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. ఆశ్రమం నిర్వాహకులు బీశెట్టి శారదా ఆనంద్, బదిరి నారాయణరావు, హరిత,సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు



బానాదిలో విద్యార్థుల వర్కుబుక్స్ పరిశీలిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: మండలంలోని బానాది, బల్లంకి ప్రాథమిక పాఠశాలల్లో ఎంఈఓ-2 బాలభాస్కరరావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. వంట నిర్వాహకులు విద్యార్థులకు రోజూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాలు అందించేలా పర్యవేక్షించాలని హెచ్‌ఎంలకు సూచించారు.

నేడు ఏడు సచివాలయాల్లో 'జగనన్న సురక్ష'

దత్తిరాజేరు: మండలంలోని టి.భూర్జవలస, దత్తి గ్రామ సచివాలయాల్లో 'జగనన్న సురక్ష' క్యాంపులు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి హాజరై ప్రజలకు ఉచితంగా వివిధ ధ్రువపత్రాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

రెల్లి, కొత్తవలస-3 సచివాలయాల్లో..

కొత్తవలస: మండలంలోని రెల్లి, కొత్తవలస-3 గ్రామ సచివాలయాల పరిధిలో 'జగనన్న సురక్ష' క్యాంపు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.పద్మజ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెల్లి సచివాలయంలో నిర్వహించే కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీనివాసమిశ్రా, కొత్తవలస-3 సచివాలయంలో నిర్వహించే కార్యక్రమానికి ఎంపీడీఓ వై.పద్మజ హాజరై ప్రజలకు ధ్రువపత్రాలు అందజేయనున్నారు.

భీమాళి, గేదులవానిపాలెంలో..

లక్కవరపుకోట: మండలంలోని భీమాళి,గేదులవానిపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలను మంగళవారం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆదిబాబు సోమవారం తెలిపారు. భీమాళిలో తహసీల్దార్ ఆదిబాబు ఆధ్వర్యంలో, గేదులవానిపాలెంలో ఎంపీడీఓ జి.జ్ఞానేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

చీపురుపల్లి సచివాలయం-1లో..

చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలోని సచివాలయం-1 (జి.అగ్రహారం)లో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు మేజర్ పంచాయతీ అధికారి ఝాన్సీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, సచివాలయ పరిధి ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

నడకతో ఆరోగ్యం



నడక పోటీల విజేతలు

విజయనగరం: నడకతో ఆరోగ్యం సాధ్యమని వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ – 102 గవర్నర్ సత్యం అన్నారు. తోప్సివాల్ వాకర్స్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ జిల్లా అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జరిగిన నడక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నడక విశిష్టతను వివరించారు. తోప్సివాలా వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు అల్లంకి బసవమూర్తి, వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఈపు విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 70 ఏళ్లకు పైబడిన వారి గ్రూపులో మొదటి మూడు స్థానాల్లో ఎస్. అంజిబాబు, కె. ఎర్నాయుడు, ఎస్.ఎస్ నాయుడు నిలిచారు. 60 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వయసు లోపు కేటగిరీలో మొదటి మూడు స్థానాలను టి. చిన్నారావు, పి. కృష్ణారావు, డి. శ్రీరామమూర్తి గెలుచుకున్నారు. 60 ఏళ్ల లోపు కేటగిరీలో మొదటి రెండు స్థానాలను పప్పు విశ్వనాథ్, బి. కోటేశ్వరరావు సాధించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సన్యాసిరాజు, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి



చీపురుపల్లి: మాట్లాడుతున్న సర్పంచ్ సుధారాణి



చీపురుపల్లిరూరల్(గరివిడి): సూచనలు చేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు

చీపురుపల్లి: 11 రకాల ధ్రువపత్రాల మంజూరుతో పాటు అర్హత ఉండి ఎవరికైనా సాంకేతిక సమస్యల వల్ల పథకాలు అందకుంటే సమస్యలు పరిష్కరించి పథకాలు వర్తించేలా చేసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి చెప్పారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయం-4, 5 పరిధిలో నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు సోమవారం అవగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రధానంగా రేషన్‌కార్డు మంజూరు, రేషన్‌కార్డులో సభ్యుల తొలగింపు, కుల, ఆదాయ, భూహక్కు పత్రాలు, ఆధార్‌కు ఫోన్ నంబర్ అనుసంధానం, మ్యుటేషన్, జనన ధ్రువీకరణ, తదితర పత్రాలు అవసరమైన వారి వివరాలు సేకరించాలని చెప్పారు. వారికి ధ్రువపత్రాలను ఆయా సచివాలయాల పరిధిలో 'జగనన్న సురక్ష' క్యాంపులు నిర్వహించే రోజున అందజేస్తామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ఇప్పిలి గోవింద, జేసీఎస్ మండల కన్వీనర్ సువ్వాడ అప్పలనాయుడు, గిరడ రాందాసు, కోసిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పించండి

చీపురుపల్లిరూరల్(గరివిడి): 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు సూచించారు. 'జగనన్న సురక్ష' నిర్వహణపై కొండపాలెం మేజర్ పంచాయతీ సచివాలయంలో ఆ పంచాయతీ పరిధివలంటీర్లు, గృహసారథులు,సచివాలయ కన్వీనర్లకు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 'జగనన్న సురక్ష' ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఇంటి వద్దకే ఉచితంగా ప్రభుత్వ సేవలు అందిస్తోందని చెప్పారు. ఎంపీడీఓ జి.భాస్కరరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ పి.ప్రమీల, మండల జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, ఎంపీటీసీ యడ్ల సూర్యారావు, నాయకులు పి.కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

గుర్ల: గరివిడి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఐసీడీఎస్ అధికారులు సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. గుర్ల మండలంలోని గొర్లెపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టును ఓసీ, పెద్దబంటుపల్లి కేంద్రం-1లో ఆయా పోస్టును ఎస్సీకి కేటాయించారు. అలాగే గరివిడి మండలంలోని కుమరాం కేంద్రం-1 ఆయా పోస్టును ఎస్సీ, కాపుశంభాం కేంద్రం 1 ఆయా పోస్టును ఓసీకి కేటాయించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం స్థానిక వివాహితలు ఈనెల 22లోగా ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గంట్యాడ ఐసీడీఎస్ పరిధిలో...

గంట్యాడ: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అద్దతీగ అంగన్‌వాడీ కేంద్రం-1లో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టు భర్తీకి ఐసీడీఎస్ పీఓ డోకుల ఉమాభారతి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. పోస్టును ఓసీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. 21 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పదో తరగతి ఉత్తీర్ణులైన స్థానిక వివాహితులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలి



గంట్యాడ: మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యకళ

గంట్యాడ: తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలని విజయనగరం ఆర్డీఓ సూర్యకళ బీఎల్‌ఓలకు సూచించారు. ఈ నెల 21 నుంచి నిర్వహించనున్న ఇంటింట ఓటర్ల జాబితా సర్వేపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి పక్కాగా సర్వే చేయాలని, వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. చనిపోయిన, వలస వెళ్లిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలిగించాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారందరిని ఓటర్లుగా చేర్పించాలని, జాబితాలో తప్పులు ఉంటే సరిదిద్దాలని సూచించారు. తహసీల్దార్ ప్రసన్న రాఘవ, డిప్యూటీ తహసీల్దార్ స్వర్ణకుమార్, గజపతినగరం ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సతీష్, సీనియర్ సహాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

వందేళ్లు దాటిన ఓటర్లను గుర్తించండి

దత్తిరాజేరు: ఇంటింటికీ వెళ్లి వందేళ్లు దాటిన ఓటర్లను గుర్తించాలని తహసీల్దార్ గురుమూర్తి బీఎల్‌ఓలకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సోమవారం ఆయన సమావేశమయ్యా రు. ఈ నెల 21 నుంచి చేపట్టనున్న ఇంటింట ఓటర్ల జాబితా సర్వేపై సూచనలు చేశారు. బీఎల్‌ఓలు ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు సరిపోయాయా లేదా అని పరిశీలించాలని చెప్పారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే ఒకచోట తొలగించాలని, తప్పులు ఉంటే సరిదిద్దాలని సూచించారు.

'స్పందన' అర్జీలకు తక్షణ పరిష్కారం



బొండపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



గజపతినగరం: అధికారులు, సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎంపీడీఓ కిశోర్‌కుమార్

బొండపల్లి: 'స్పందన' కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు అధికారులకు సూచించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పంద న కార్యక్రమంలో అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. అనంతరం అధికారులు, సచివాలయ ఉద్యోగులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ స్పందనతో పాటు 'జగనన్నకు చెబుదాం' హెల్ప్‌లైన్‌కు అందిన ఫిర్యాదులపై విచారణ జరిపి అవకాశం ఉన్న వాటిని పరిశీలించాలని అన్నారు. పరిష్కారానికి అవకాశం లేకుంటే అందుకుగల కారణాలను ఫిర్యాదుదారుకు తెలియజేయాల ని చెప్పారు.తహసీల్దార్ డి.జి.ఎస్.ఎం.ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సమస్యకు పరిష్కారం

గజపతినగరం: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యకు మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పరిష్కారం చూపాలని ఎంపీడీఓ కిశోర్‌కుమార్ సూచిం చారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం అధికారులతో ఎంపీడీఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'జగనన్నకు చెబుదాం' హెల్ప్‌లైన్‌కు, స్పందనలో అందిన ఫిర్యాదులు, అర్జీలకు పరిష్కారం చూపా లన్నారు. 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.


ఎమ్మార్సీకి రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు



పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న విద్యాశాఖ సిబ్బంది

బొండపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాల ను సరఫరా చేసిందని ఎంఈఓ కె.శోభారాణి తెలిపారు. ఈపుస్తకాలు స్థానిక మండల విద్యావనరుల కేంద్రం(ఎమ్మార్సీ)కి సోమవారం చేరుకున్నాయి. పూర్తి స్థాయిలో 10,474 పాఠ్య పుస్తకాలు వచ్చాయని చెప్పారు. వీటిని అన్ని పాఠశాలలకు చేరవేస్తున్నామని ఎంఈఓ వివరించారు.

అఖండ నామ సంకీర్తనను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న శ్రీనివాసా సేవాసంఘ అధ్యక్షుడు పిళ్లా విజయకుమార్, తదితరులు

విజయనగరం టౌన్: పట్టణంలోని రింగ్‌రోడ్డు టౌన్ సెంటర్ లే అవుట్‌లో ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో నిర్వహిస్తున్న 108 రోజుల అఖండ నామ సంకీర్తనను విజయవతం చేయాలని శ్రీనివాసా సేవా సంఘ అధ్యక్షుడు పిళ్లా విజయకుమార్ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 48 రోజులు పూర్తయిన నేపథ్యంలో ఆలయ ఆవరణలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామ నామానికి ఉన్న శక్తి చాలా గొప్పదన్నారు. అందుకే హరే రామ, హరే కృష్ణ మహామంత్రాన్ని ప్రతిరోజూ 24 గంటలు నిర్విరామంగా 108 రోజులు ఆలపించనున్నట్లు చెప్పారు. భజన బృందాలన్నింటికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా భోజనం, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి చెరుకూరి శ్రీధర్, దివ్యజీవన సంఘ అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ, సభ్యులు శివరామకృష్ణ, భోగరాజు సూర్యలక్ష్మి, రమణమూర్తి, గౌరినాయుడు, రెడ్డి, ఈశ్వర శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.